క్లుప్తంగా

రేపు 'అక్షరాల తోవ' వార్షికోత్సవం

ఖమ్మంగాంధీచౌక్: అక్షరాలతోవ 6వ వార్షికోత్సవాన్ని నగరంలోని రిక్కాబజార్ హైస్కూల్‌లో రేపు(ఆదివారం) ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్న నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్‌లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయి పోటీల్లో బహుమతులు పొందిన కథలతో, వారం వారం నిర్వహించిన పోటీల్లో ఎంపికైన కవితలతో ప్రచురించిన పుస్తకాన్ని ఆవిష్కరిస్తామని, సాహితీ అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఉచిత ఆయుర్వేదిక్ క్యాంప్..

ఖమ్మంమయూరిసెంటర్: ఆయుర్ రక్ష ఆయుర్వేదిక్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఈ నెల 28న ఆదివారం నగరంలోని 54వ డివిజన్‌లో గల సాయిబాబ మందిరం ఎదుట ఉచిత ఆయుర్వేదిక్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు డాక్టర్ పూజిత ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి క్యాంపు ప్రారంభమవుతుందని, నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

విశ్రాంత వసతిగృహ సంక్షేమ అధికారుల సమావేశం..

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం జిల్లాలో పని చేసి విశ్రాంతి పొందుతున్న అధికారులు, వసతిగృహాల సంక్షేమ అధికారుల ఆత్మీయ సమ్మేళనం ఈ నెల 28న ఖమ్మంలోని కవితా మెమోరియల్ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు తెలంగాణ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్స్ రిటైర్డ్ ఆఫీసర్లు, హెచ్‌డబ్ల్యూవోస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కె.సీతారాములు, బి.పిచ్చిరెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో పెన్షనర్ల సమస్యలు చర్చించడంతో పాటు 75 ఏళ్లునిండిన పెన్షనర్లకు సన్మానం, ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు ఉంటాయన్నారు.

పెరిక కుల ఆత్మీయ సమ్మేళనం..

ఖమ్మం మామిళ్లగూడెం: ఈనెల 28వ తేదీన ఖమ్మంలోని ప్రకాశ్‌నగర్ బ్రిడ్జి వద్ద ఉన్న మామిడి తోటలో నిర్వహించే జిల్లా పెరిక కుల ఆత్మీయ సమ్మేళనానికి జయప్రదం చేయాలని ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు గజవెల్లి సత్యనారాయణ కోరారు. శుక్రవారం ఖమ్మంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి వెంకటేశ్వరావు, ప్రధాన కార్యదర్శి చింతల లింగేశ్వరావు, నగర అధ్యక్షుడు వెంకన్న, కార్యదర్శి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

నివాళి..

ఖమ్మంమయూరిసెంటర్/ఖమ్మంవ్యవసాయం: తెలంగాణ రాష్ట్ర సహకార బ్యాంకు ఉద్యోగుల సంఘం నాయకుడు, ఏఐటీయూసీ జాతీయ సమితి సభ్యుడు కనకం జనార్దన్ సతీమణి కనకం శారద (74) అనారోగ్యంతో శుక్రవారం ఖమ్మంలో మృతిచెందారు. శారదకు ముగ్గురు కుమారులు ఉన్నారు. ఆమె మృతదేహాన్ని సీపీఐ సీనియర్ నాయకుడు పువ్వాడ నాగేశ్వరరావు, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, సీపీఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, మేయర్ పునుకొల్లు నీరజతో పాటు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, జావీద్, అబిద్ ఉర్ రెహమాన్, పద్మావతి, రాంబ్రహ్మం తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

కాంగ్రెస్‌లో చేరిక

రఘునాథపాలెం: మండలంలోని శివాయిగూడెం గ్రామంలో పీసీసీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు మహ్మద్ జావీద్, తుమ్మల యుగంధర్‌ల ఆధ్వర్యాన శుక్రవారం 70 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో 2వ డివిజన్ కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వర్లు, నాయకులు కొంటెముక్కల నాగేశ్వరరావు, రామ్మూర్తి, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఎల్మాగౌడ్, బైరగాని మహేష్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు పురస్కారం..

కూసుమంచి: మండలంలోని ఈశ్వరమాధారం ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం పదో తరగతిలో పాఠశాల నుంచి ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులు సురేశ్‌కు (రూ.3వేలు), నందినికి(రూ.2వేలు) చొప్పున గ్రామానికి చెందిన ఎన్నారై ఎర్రంశెట్టి శ్రీనివాసరావు రూ.5వేల నగదును అందించారు. పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ రాందాసు ఆటల పోటీల్లో విజేతలైన విద్యార్థులకు రూ.3వేల విలువ గల బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని గోరీలపాడు, పెరికసింగారం గ్రామ పాఠశాలల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు న్యాయవాది గద్దె ఝూన్సీ మెడల్స్‌ను అందజేశారు.

నగరంలో సినిమాలు

తిరుమల	గుంటూరు కారం
వినోద	ఫైటర్
సాయిరాం	నా సామిరంగ, గుంటూరు కారం
ఆదిత్య	అయలాన్
శ్రీనివాస	కెప్టెన్ మిల్లర్
సుందర్	హనుమాన్

- ఖమ్మంగాంధీచౌక్



75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాలయాలు, కార్యాలయాలు, ప్రజాసంఘాల కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు మువ్వన్నెల జెండాలను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ వంటి జాతీయ నాయకులకు నివాళులర్పించి వారి త్యాగనిరతిని కొనియాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం అసువులుబాసిన అమరులను గుర్తుచేసుకున్నారు. అనంతరం వివిధ రకాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కాగా, జాతీయ నాయకుల వేషధారణల్లో చిన్నారులు అలరించారు.

– సాక్షి నెట్‌వర్క్

ఘనంగా గణతంత్రం



స్వాతంత్ర్య సమరయోధులను సన్మానిస్తున్న కలెక్టర్ గౌతమ్



పరేడ్ మైదానంలో వేడుకలను తిలకిస్తున్న న్యాయవాదులు, అధికారులు



తిరుమలాయపాలెం: తహసీల్‌లో వందనం చేస్తున్న తహసీల్దార్ రాంప్రసాద్, అధికారులు



ఖమ్మంవన్‌టౌన్: మంత్రి తుమ్మల క్యాంపు కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న కార్పొరేటర్ మంజుల



నృత్యం చేస్తున్న తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థినులు



కామేపల్లి: తహసీల్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న మండల అధికారులు



ఖమ్మంఅర్బన్: టీడీపీ కార్యాలయంలో..



ఖమ్మంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న లక్కినేని సుధీర్‌బాబు



ఖమ్మంలోని 51వ డివిజన్‌లో కార్పొరేటర్ శీలంశెట్టి రమా వీరభద్రం ఆధ్వర్యంలో వేడుకలు



ఖమ్మంమయూరిసెంటర్: ఎస్సీ బాలుర(బీ) వసతిగృహంలో..



ఖమ్మంవన్‌టౌన్: 18 డివిజన్‌లో జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న తుమ్మల యుగంధర్



ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం ఎఫ్‌సీఐ గోదాంలో వేడుకలో పాల్గొన్న అధికారులు రక్షణ సిబ్బంది



ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో..



రఘునాథపాలెం: ఎంపీడీఓ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న ఎంపీడీఓ రామకృష్ణ



ఖమ్మం సహకారనగర్: డ్రైవర్ల సంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు



ఖమ్మం మామిళ్లగూడెం: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో..



కూసుమంచి: నాయకన్‌గూడెంలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దాతలు



నూతన బస్టాండ్ అడ్డా-2 వద్ద నివాళులర్పిస్తున్న ఐఎన్‌టీయూసీ నాయకులు



ఖమ్మం సహకారనగర్: ప్రతిజ్ఞ చేస్తున్న టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) బాధ్యులు



ఖమ్మం సహకారనగర్: టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో ..



తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల వేస్తున్న టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు అఫ్జల్‌హసన్

ఆదాయం లేకున్నా అభివృద్ధి ఆగలేదు..

నేలకొండపల్లి: పంచాయతీ చిన్నదైనప్పటికీ ఆదాయం లేకున్నా.. ప్రభుత్వం ఆదేశించిన అభివృద్ధి పనులను ఆపకుండా చేసి సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ ఆదర్శంగా నిలిచారని ఎంపీడీఓ కె.జమలారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కొత్త కొత్తూరు గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యాన మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు సన్మానం కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలో రాజకీయాలకతీతంగా అభివృద్ధి కోసం సర్పంచ్ నిత్యం ప్రభుత్వ కార్యాలయాల వెంట తిరిగి పనులు చేయించేవారని ప్రశంసించారు. మండల అధికారులను ఒకే వేదికపైకి తీసుకరావడం చాలా సంతోషంగా ఉందన్నారు.అనంతరం సర్పంచ్ మాట్లాడగా.. అన్ని శాఖల అధికారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ డీఈఈ ఓం ప్రకాశ్, మండల పంచాయతీ అధికారి సీహెచ్.శివ, విద్యుత్ ఏఈ రామారావు, పీఆర్ ఏఈ ప్రసాద్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఆలస్యం మధుసూదన్‌రావు, ఈజీఎస్ ఏపీఓ సునీతలతో పాటు అధికారులు, నాయకులు చెరువు స్వర్ణ, వెన్నపూసల సీతారాములు, పొగర్తి సుధాకర్, దేవరశెట్టి రాము తదితరులు పాల్గొన్నారు.



సర్పంచ్‌ను సన్మానిస్తున్న ఎంపీడీఓ, తదితరులు

టెక్నికల్ సైన్స్ ఎక్స్‌పో సందర్శన

ఖమ్మంమయూరిసెంటర్: ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న 'సృజనోత్సవం –2024'కార్యక్రమంలో భాగంగా శుక్రవారం టెక్నికల్ సైన్స్ ఎక్స్‌పోను నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలోని ఎస్సీ బాలుర (బీ), ఎస్సీ బాలికల (ఏ), ఆనందనిలయం బాలికల వసతిగృహాలకు చెందిన విద్యార్థులు ఈ ఎక్స్‌పోను సందర్శించారు. ఈసందర్భంగా డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రదర్శించిన సాంకేతిక పరికరాలను పరిశీలించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాగా, విద్యార్థులకు సైన్స్ ఎక్స్‌పోలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమానికి తీసుకెళ్లినట్లు వసతిగృహ సంక్షేమ అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు అట్లూరి వెంకటరమణ, వసతిగృహ సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావు, నాల్గవ తరగతి సిబ్బంది కె.తిరుపతిరావు, బి.తిరుమల పాల్గొన్నారు.



ప్రదర్శలను పరిశీలిస్తున్న విద్యార్థులు

చేగొమ్మ సొసైటీలో వాగ్వాదం

కూసుమంచి: చేగొమ్మలోని సహకార సంఘంలో శుక్రవారం సంఘ చైర్మన్, సభ్యుల మధ్య వాగ్వాదం నెలకొంది. సొసైటీలో జీళ్లచెరువు గ్రామానికి చెందిన బాలబోయిన రమేశ్ అనే వ్యక్తి ఉద్యోగిగా పని చేస్తుండగా అతనిని 41 జీఓ ప్రకారం పర్మినెంట్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, అట్టి ఉద్యోగి గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడిగా ఉండడంతో అతనిని ఎలా పర్మినెంట్ చేస్తారంటూ పాలకవర్గ సభ్యుడు చైర్మన్ ఇంటూరి శేఖర్‌తో వాదనకు దిగారు. ఇతర అంశాలపై కూడా చైర్మన్‌ను వారు ప్రశ్నించగా కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. కాగా పర్మినెంట్ అయిన ఉద్యోగిపై ఇచ్చిన ఫిర్యాదు మేరకు సహకార శాఖ అధికారి రాంరెడ్డి కూడా వచ్చి విచారణ నిర్వహించారు. సొసైటీ ఉద్యోగి రమేశ్ వార్డు సభ్యుడిగా కొనసాగుతూ విధులు నిర్వహిస్తున్నాడని, అతనిపై చర్యలు తీసుకోవాలని పాలక మండలి సభ్యులు కొండపర్తి సురేశ్, రెడ్డిమళ్ల వెంకన్న, ఆత్మకూరు వెంకన్న, బొల్లం నాగేశ్వరరావు తదితరులు ఒక ప్రకటనలోడిమాండ్ చేశారు.

క్రికెట్ ట్రోఫీ అందజేత



విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న దృశ్యం

కూసుమంచి: కూసుమంచిలో ఇటీవల మూడు మండలాల స్థాయిలో నిర్వహించిన పీఎస్ఆర్ లీగ్ క్రికెట్ పోటీల విజేతలకు శుక్రవారం కూసుమంచిలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి ట్రోఫీలు, నగదు బహుమతులను అందజేశారు. ఈ పోటీల్లో ప్రథమ విజేతగా నేలకొండపల్లి జట్టు కాగా రెండు, మూడు, నాలుగు స్థానాల్లో కూసుమంచి, గైగోళ్లపల్లి, ఎర్రగడ్డతండా జట్లు నిలిచాయి. ఎంపీపీలు బోడ మంగీలాల్, వజ్జా రమ్య, సర్పంచ్ చెన్నా మోహన్, ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, బొడ్డు బొందయ్య, తదితరులు పాల్గొన్నారు.

నవ్వులు పండించిన 'ఖుషి ఖుషీగా..'



కామెడీ స్కిట్‌తో నవ్వులు పండిస్తున్న ఖమ్మం హాస్యనటులు



సినీ దబ్బింగ్ ఆర్టిస్ట్ శంకర్‌ను సత్కరిస్తున్న అతిథులు

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన ఖుషి ఖుషీగా కార్యక్రమం ప్రేక్షకులను సందడి చేసింది. మొగిలి ఎంటర్‌టైన్‌మెంట్ నిర్వాహకుడు మొగిలిగుణకర్ గుణకర్ ఆధ్వర్యాన కన్వీనర్ ఆధ్వర్యాన ముత్తమాల ప్రసాద్ నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని అతిథులు సినీ డబ్బింగ్ ఆర్టిస్టు శంకర్, ఖమ్మం కళాపరిషత్ అధ్యక్షుడు డాక్టర్ నాగబత్తిని రవి, బొమ్మ రాజేశ్వరరావు, నెలనెలా వెన్నల నిర్వాహకులు అన్నాబత్తుల సుబ్రమణ్యకుమార్, వేముల రవికుమార్, కొదుమూరి రమేష్‌బాబు, స్వరూపారాణి, దుగ్గి శ్రీను, ఆవుల అశోక్ తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కామెడీ స్కిట్లు, మిమిక్రీలు నవ్వులు పండించగా.. సంతోశ్ డ్యాన్స్ అకాడమీ చేసిన నృత్యాలు సభను అలరించాయి. ఈ కార్యక్రమంలో శంకర్‌లో పాటు సినీ కమెడియన్ రాజమౌళి, గుంటూరు శివలతో పాటు జూనియర్ బాలయ్య, కొత్తపల్లి శేషు తదితరులను మెమంటోలు అందించి సత్కరించారు.

అట్టహాసంగా సాంస్కృతిక సంబరాలు



నృత్యం చేస్తున్న బాలికలు

ఖమ్మం సహకారనగర్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం సాయంత్రం లకారం ట్యాంక్‌బండ్ ఎన్టీఆర్ పార్కులో అట్టహాసంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వీ.పీ.గౌతమ్ దంపతులు, అదనపు కలెక్టర్లు బి.సత్యప్రసాద్ దంపతులు, డి. మధుసూదన్ నాయక్, కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి, అసిస్టెంట్ కలెక్టర్ మయాంక్‌సింగ్, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యాన విద్యార్థులు చేసిన ప్రదర్శనలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం



శిబిరంలో మాట్లాడుతున్న దయాకర్‌రెడ్డి

ఖమ్మంరూరల్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని ఏదులాపురం పరిధిలోని మోషే బేతెస్థ స్వస్థత ప్రార్థన సేవా మందిరంలో శుక్రవారం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్రటరాజేశ్వరరావు, డీసీహెచ్ఎస్ బి. వెంకటేశ్వర్లుతో పాటు ఎల్.కిరణ్‌కుమార్, బి.కిరణ్‌కుమార్ హాజరై ప్రారంభించారు. కాగా, 70మంది యువతీయువకులు తరలివచ్చి రక్తదానం చేశారు. తొలుత జాతీయ జెండాను ఆవిష్కరించారు. పాస్టర్ మోషే సాల్మాన్ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, కాంగ్రెస్ నాయకులు సురేశ్, అశోక్, వెంకన్న రాజు తదితరులు పాల్గొన్నారు.

వీవీసీ ట్రస్ట్ ఆధ్వర్యాన సేవా కార్యక్రమాలు



జెండా ఎగురవేసి వందనం చేస్తున్న వీవీసీ ఎం.డీ. రాజేంద్రప్రసాద్, తదితరులు

ఖమ్మంఅర్బన్: వీవీసీ ట్రస్ట్ ఆధ్వర్యాన ప్రజలకు ఉపయోగపడేలా సేవా కార్యాక్రమాలు చేపడుతున్నట్లు వీవీసీ గ్రూప్స్ ఎం.డీ. వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. 75వ గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని శ్రీశ్రీసర్కిల్‌లోని మహేంద్ర షోరూం వద్ద జాతీయ జెండా ఎగుర వేసి మాట్లాడారు. ప్రభుత్వ ఆస్పత్రికి గత ఏడాది రూ.25లక్షలతో అంబులెన్స్‌ను వితరణగా అందించగా.. దానిలో వినియోగించే రూ.1.5లక్షల విలువైన వెంటిలేటర్‌ను శుక్రవారం అందించినట్లు ఆయన చెప్పారు. ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగుల కోసం మరో వారంలో ఒక స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు ప్రశంసా పత్రాలు..

ఖమ్మం లీగల్: జిల్లా కోర్టుల్లో సెషన్స్ కేసుల్లో ప్రభుత్వం తరఫున వాదనను వినిపించి శిక్షలు పడేలా పనిచేసిన ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పసుపు లేటి శ్రీనివాస్, ఇర్షాద్లకు ప్రశంసాపత్రాలు దక్కాయి. 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం హైకోర్టులో జరిగిన కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ వైజయంతి సమక్షంలో హైకోర్టు న్యాయమూర్తి సూరేపల్లి నందా ప్రిన్సిపల్ హోం సెక్రటరీ జితేందర్లు ప్రశంసా పత్రాలను అందజేశారు.



భారతమాత వేషధారణలో..